## హనుమకొండ రెడ్ క్రాస్ సేవలు అభినందనీయం

తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ .... తలసేమియా వార్డును ప్రారంభించిన గవర్నర్



8 లో

సూర్య
దిన పత్రిక
www.suryaa.com



ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
గురువారం | 29 | ఆగస్టు | 2024 | పేజీలు : 8

# ప్రభుత్వ పథకాల అమలు తీరు బేష్





సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, ఆగస్టు 28, తెలంగాణ రాష్ట్రం అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాల అమలు తీరు బాగున్నాయని, మహిళా స్వయం సహాయక సంఘాలు అభివృద్ధి చెందడానికి ఎన్నో సంక్షేమ పథకాలు రాష్ట్రంలో ఉండడం చాలా సంతోషకర మని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ శర్మ అన్నారు

మిగతా 2లో..

- తెలంగాణ రాష్ట్రం ఎంతో వేగంగా అభివృద్ధి సాధించడం తనకు సంతోషాన్ని కలిగిస్తుంది
- పీఎం కుసుమ్ యోజన పథకం రైతులు వినియోగించుకునేలా చైతన్యం కల్పించాలి
- చారిత్రక వరంగల్ నగరం మరింత సుస్థిరాభివృది సాధించాలి
- ఉమ్మడి వరంగల్‌లో పర్యటించడం నాకెంతో సంతోషాన్ని ఇచ్చింది
- తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ శర్మ

# ఆలయాలను దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉంది

- రామప్ప, వేయి స్తంభాలు, శ్రీ భద్రకాళి అమ్మవారి దేవాలయాలకు వేయి సంవత్సరాలపైగా చరిత్ర కలిగి ఉన్నాయి
- విశిష్టమైన చారిత్రక నేపథ్యం కలిగిన ఆలయాలను కాపాడాలి
- తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ



4 లో



వరంగల్ కోటలో గవర్నర్‌కు సాంప్రదాయ నృత్యాల ద్వారా

## ఘనంగా స్వాగతం

స్వయంభూ దేవాలయంలో శివలింగాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన గవర్నర్

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఆగస్టు 28, మేజర్ న్యూస్: ఆలయాలను దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు. బుధవారం గవర్నర్ ప్రముఖ దేవాలయాలైన హనుమకొండలోని వేయి స్తంభాల గుడి, వరంగల్‌లోని శ్రీ భద్రకాళి దేవాలయాలను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ దర్శించుకున్నారు. వేయి స్తంభాల గుడిలో శ్రీ రుద్రేశ్వర స్వామిని గవర్నర్ మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ తదితరులతో కలిసి దర్శించుకున్నారు. జిల్లా అధికారులతో పాటు ఆలయ పూజారులు పూర్ణకుంభంతో గవర్నర్‌కు ఘనంగా స్వాగ తం పలికారు వేదమంత్రోచ్ఛారణలతో ఆలయంలోనికి వెళ్లారు

మిగతా 2లో..

# ఆలయాలను దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉంది

మొదటి పేజీ తరువాయి..

ఆలయంలోని శ్రీ రుద్రేశ్వర స్వామి వారిని గవర్నర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమం అనంతరం ఆలయ పూజారులు గవర్నర్‌కు ప్రత్యేక వస్త్రాలతో ఘనంగా సన్మానించారు. దర్శనం అనంతరం గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మీడియాతో మా ట్లాడుతూ చారిత్రక దేవాలయాలైన రామప్ప, వేయి స్తంభాల దేవాలయాలు ఎంతో సుందరంగా



ఉన్నాయని చెప్పారు. వేయి సంవత్సరాల పైగా చరిత్ర కలిగి ఉన్నాయని పేర్కొన్నారు. విశిష్ణమైన చారిత్రక నేపథ్యంలో కలిగిన ఇలాంటి ఆలయాలను కాపాడాలన్నారు. దర్శించుకోవ డం చాలా సంతోషంగా ఉందన్నారు. వేయి స్తంభాల దేవాలయం నుండి నేరుగా భద్రకాళి అమ్మ వారి ఆలయానికి చేరుకున్న గవర్నర్‌కు ఆలయ పూజరులు, అధికారులు పూర్ణకుంభంతో గవర్నర్ కు ఘన స్వాగతం పలికారు. ఆలయంలో అమ్మ



వారికి పూజాభిషేకాలను నిర్వహించారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు ఆలయ





అర్చకులు ప్రత్యేక వస్త్రాలను అందచేశారు. కార్యక్రమంలో ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, నగర మేయర్ గుండు సుధారాణి,కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి తో పాటు అధికారులు పాల్గొన్నారు.







# ప్రభుత్వ పథకాల అమలు తీరు బేష్

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, ఆగస్టు 28, తెలంగాణ రాష్ట్రం అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాల అమలు తీరు బాగున్నాయని, మహిళా స్వయం సహాయక సంఘాల అభివృద్ధి చెందడానికి ఎన్నో సంక్షేమ పథకాలు రాష్ట్రంలో ఉండడం చాలా సంతోషకర మని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ శర్మ అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో హనుమకొండ, వరంగల్ కలెక్టర్లు, వివిధ శాఖల అధికా రులతో గవర్నర్ సమావేశాన్ని నిర్వహించారు.వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద జిల్లాకు సంబంధించిన విద్య, వైద్య, ఆరోగ్య, ఎంజిఎం ఆసుపత్రి , మహిళ, శిశు సంక్షేమ శాఖ, ఐసిడిఎస్, వ్యవసాయ, వ్యవసాయ మార్కెట్లు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాష్ట్ర గవర్నర్ కు వివరించారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య జిల్లాలో చారిత్రక దేవాలయాలు, ప్రదేశాలు , పార్కు, స్మార్ట్ సిటి, జాతీయ, రహదారులు, ట్రాఫిక్ క్రమబద్దీకరణకు, విపత్తుల నిర్వహణ సమ యంలో ఇతరత్రా అంశాల కోసం వినియోగిస్తున్న ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్, అండర్ గ్రౌండ్ డ్రైనేజి ప్రతిపాదిక కూరగాయల మార్కెట్,విపత్తుల నిర్వహణ,పారిశుద్ధ్య నిర్వహణ, బయో మైనింగ్, కాళోజీ కళా క్షేత్రం తదతర అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాష్ట్ర గవర్నర్‌కు కలెక్టర్ ప్రావిణ్య వివరించారు. వరంగల్ నగర కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వరంగల్ కమిషనర్ పరిధిలోని శాంతిభద్రతలు, నేరాల నియంత్రణ కు తీసుకుంటున్న చర్యల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాష్ట్ర గవర్నర్ కు వివరించారు. ఈ సందర్బంగా రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మాట్లాడుతూ వరంగల్ చారిత్రక వారసత్వ



నగరం అని , కాకతీయులు పాలించిన సామ్రాజ్యంగా నగరానికి ఘనమైన చరిత్ర ఉందని తెలిపారు. చారిత్రక నగరమైన వరంగల్‌లో అనేక చారిత్రక దేవాలయాలు ఉన్న నగరమని పేర్కొన్నారు. వ్యవసాయ రంగంలోనూ జిల్లా ముందుం డాలన్నారు. రైతుల ప్రయోజన నిమిత్తం పీఎం కుసుమ్ యోజన పథకం కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని చెప్పారు. పథకం ద్వారా సౌర విద్యుత్తు ను వినియో గించుకొనేలా అధికారులు రైతుల్లో చైతన్యం కల్పించాలన్నారు. తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం వేగంగా అభివృద్ధి సాధిస్తుం డడం పట్ల తనకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని తెలిపారు. వరంగల్ జిల్లా లో మహిళా స్వయం సహాయక సంఘాలు అభివృద్ధిలో ముందంజలో ఉండడం చాలా సంతోషకరమని పేర్కొన్నారు. మహిళలు స్వయం సహాయక సంఘాల ద్వారా మరిం త ఆర్థిక అభివృద్ధిని సాధించాలన్నారు. చారిత్రక వరంగల్ నగరంలో పర్యటిం చడం నాకెంతో సంతోషాన్ని ఇచ్చిందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తెలిపారు. సౌర విద్యుత్ విషయం ప్రస్తావన




సమయంలో రాష్ట్ర, రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత నిస్తూ రైతులకు ఉచిత విద్యుత్‌ను ప్రభుత్వం అందిస్తుం దని తెలుపగా గవర్నర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందించారు. సమావేశం అనంతరం రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను రాష్ట్ర, రెవెన్యూ, గృహ , నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శాలువతోఘనంగా సన్మానించారు. సమావేశంలో మంత్రి సీతక్క, మండలి వైస్ చైర్మన్ బండా ప్రకాష్, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, రాష్ట్ర గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరి బుర్ర వెంకటేషం, ఎమ్మె ల్సీలు బస్వరాజ్ సారయ్య, తీన్మార్ మల్లన్న, వరంగల్ నగర మేయర్ గుండు సుధా రాణి, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, సంధ్యారాణి, హనుమకొండ, వరంగల్ జిల్లాల వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై ప్రజలను అప్రమత్తం చేయాలి



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు28,మేజర్ న్యూస్(సూర్య): సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని, అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.బుధవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో తో కలిసి పంచాయతీ అధికారులు, వైద్యాధికారులతో సీజనల్ వ్యాధులపై, సీజనల్ పరిస్థితులపై సమీక్షా సమావేశం నిర్వహించారు.సీజనల్ వ్యాధుల పట్ల అధికారులు ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని, అధికారులు నివేదికలను ఎప్పటికప్పుడు అందజేసి నియంత్రణకు ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. జిల్లాలో మలేరియా, పైలేరియా, డెంగీ, చికెన్ గున్యా,టైఫాయిడ్, ఫీవర్ కేసుల

**-అధికారులు క్షేత్ర స్థాయిలో గ్రామాల్లో, పట్టణాల్లో పర్యటించాలి**

**-అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలి**

**-పరిశుభ్రత పాటిస్తే వ్యాధులను అరికట్టవచ్చు**

**-జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

నమోదు వివరాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. పరిసరాల పరిశుభ్రత పాటిస్తే వ్యాధులను అరికట్టవచ్చన్నారు. గ్రామాల్లో పంచాయతీ సిబ్బంది నీరు నిల్వ ఉన్న ప్రాంతాలను గుర్తించి, నీరు నిల్వ ఉండకుండా చేయాలని ప్రజలకు అవగాహన పరచాలని సూచించారు. మలేరియా లార్వాలను డిస్కవర్ చేయాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని, హాస్టల్స్ విజిట్ చేయాలని, జ్వరం వస్తే, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిని సంప్రదించాలని, మందులు సరిపడా ఉంచుకోవాలని అన్నారు. ఎక్కువ నీటినిల్వలు ఉన్న ప్రాంతాలలో మలేరియా, వ్యాధిని వ్యాప్తి చెందించే దోమలు పెరుగుతాయన్నారు. గ్రామాల్లో, పట్టణాల్లో పారిశుద్ధ్య సిబ్బంది మురుగు కాల్వలను శుభ్రపర్చాలని, ప్లాస్టిక్ను నిరోధించాలని, వ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్, ఫాగింగ్ చేపట్టాలని అన్నారు. ప్రతి శుక్రవారం, మంగళవారం డ్రైడేగా పాటించాలన్నారు. సంక్షేమ హాస్టళ్లలో, పాఠశాలల్లో శుభ్రమైన ఆహారాన్ని తినాలని, ఆకుకూరలు, కూరగాయలు వండే ముందు శుభ్రంగా కడగాలని, ఉడికించిన ఆహారాన్ని తీసుకునే విధంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించాలని అన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని అన్నారు. గ్రామాల్లో, పట్టణాల్లో ఎక్కువగా



వ్యాధులు ప్రబలే ప్రాంతాలను గుర్తించి వైద్యశిబిరాలను ఏర్పాటు చేయాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా ఆసుపత్రిలో, పిహెచ్సి లలో అవసరమైన మందులను అందుబాటులో ఉండే విధంగా చూడాలని, అవసరమైన చోట వైద్యశిబిరాలను ఏర్పాటు చేసేవిధంగా చూడాలని అన్నారు.ఈ సమీక్షలో జెడ్.పి.సీ.ఈ.ఓ నర్మద,జిల్లా వైద్యాధికారి డాక్టర్ జి.మురళీధర్, డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ ప్రమీలా రావ్, జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్, జిల్లా విద్యాధికారి వి.రాజేశ్వర్, కస్తూరిభా బాలిక విద్యాలయాల స్పెషల్ అధికారి విజయ కుమారి మలేరియా సబ్ యూనిట్ అధికారి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు

## గ్రామ పెద్దలు, మత పెద్దలు, నాయకులతో మీటింగ్ నిర్వహించిన తొర్రూర్ డీఎస్పీ సురేష్




తొర్రూరు ఆగస్టు 28 మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూరు సర్కిల్ పరిధి లో ప్రజాక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొనిరాబోయే గణేష్ ఉత్సవాలు మరియు మిలాద్-ఉన్-నబీ పండగల దృశ్య మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐ పి ఎస్ గారి ఆదేశాలమేరకు తొర్రుర్ సర్కిల్ లోని తొర్రుర్, దంతాలపల్లి, నెల్లికుదుర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గ్రామ పెద్దలు, మతపెద్దలు, నాయకులతో తొర్రుర్ డీఎస్పీ సురేష్ గారు శాంతి సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా తొర్రుర్ డిఎస్పీ సురేష్ మాట్లాడుతూ.. గణేష్ ఉత్సవాలకు మరియు మిలాద్-ఉన్-నబీ పండుగలకు సంబంధించి పలు సూచనలు చేయడమైనది. రాబోయే అన్ని పండుగలు ప్రజలు శాంతియుతంగా జరుపుకోవాలని అన్నారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు వదంతులు నమ్మవద్దని, సామాజిక మాధ్యమాల్లో తప్పుడు పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని, తప్పుడు ప్రచారం చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలొ తొర్రుర్ సీఐ జగదీష్,తొర్రుర్ ఎస్.ఐ1 ఉపేందర్,తొర్రుర్ ఎస్.ఐ2 రాంజీ నాయక్,నెల్లికుదురు ఎస్.ఐ రమేష్ బాబు, దంతాలపల్లి ఎస్.ఐ రాజు, నర్సింహులపేట ఎస్.ఐ సురేష్, మతపెద్దలు పాల్గొన్నారు.



## బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా తాడెం రాజేందర్



కమలాపూర్ ఆగస్టు 28 మేజర్ న్యూస్ సూర్య : భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా హనుమకొండ జిల్లా అధ్యక్షుడిగా కమలాపూర్ మండలానికి చెందిన తాడేం రాజేందర్ ని రాష్ట్ర అధ్యక్షుడు వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ నియమించారు. ఈ మేరకు తాడెం రాజేందర్ కి బుధవారం కొండేటి శ్రీధర్ నియామక పత్రం అందజేశారు. విద్యార్థి దశ నుండి తెలంగాణ ఉద్యమ సమయంలో అనేక పోరాటాలు నిర్వహించిన నేపథ్యంలో జిల్లా అధ్యక్షుడిగా



నియమించినట్లు కొండేటి శ్రీధర్ పేర్కొన్నారు. గత 20 సంవత్సరాలుగా భారతీయ జనతా పార్టీలో క్రియాశీల కార్యకర్తగా ఉన్న తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షుడిగా నియమించిన ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు కొండేటి శ్రీధర్, కేంద్ర ఓం శాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్, ఎంపీ ఈటల రాజేందర్, హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ,ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం మహేందర్, రాష్ట్ర నాయకులు బన్న ప్రభాకర్, బిజెపి కమలాపూర్ మండల అధ్యక్షులు అశోక్ రెడ్డి కి తాడెం రాజేందర్ ధన్యవాదాలు తెలిపారు. నీతి, నిజాయితీ, నిబద్ధత, క్రమశిక్షణతో షెడ్యూల్ కులాలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను గుర్తించి ఉద్యమాలు చేపట్టి తన జాతికి న్యాయం జరిగేలా తన వంతు కృషి చేస్తానని పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని పార్టీ ఎదుగుదలకు తన వంతుగా కృషి చేస్తానని ఈ సందర్భంగా రాజేందర్ తెలియజేశారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్‌కు

# మథర్ తెరిసా జాతీయ సేవా పురస్కారం

ఏటూరు నాగారం ఆగస్టు 28. మేజర్ న్యూస్. సూర్య: ప్రభుత్వ ఉపాధ్యాయుడు, సామాజిక సేవకుడు గజ్జెల సుమన్ మథర్ తెరిసా జాతీయ సేవా పురస్కారం అందుకున్నారు. విజయవాడ హనుమంతరాయ పౌర గ్రంధాలయంలో మథర్ సర్వీస్ సొసైటీ రెండవ వార్షికోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, ఒరిస్సా మరియు ఇతర రాష్ట్రాలలో కళా, సాంస్కృతిక మరియు సేవా రంగాలలో కృషి చేస్తున్న వారిని గుర్తించి వివిధ పురస్కారాలు ప్రదానం చేసి సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారంకు చెందిన హన్మకొండలో ప్రభుత్వ ఉపాధ్యాయుడుగా పని చేస్తున్న సామాజిక సేవకుడు, బ్లడ్ డోనర్ మరియు మోటివేటర్ మరియు యువనేతాజీ ఫౌండేషన్ ప్రధాన సభ్యుడు గజ్జెల సుమన్ కు మథర్ సర్వీస్ సొసైటీ ఫౌండర్ మల్లాది ప్రసాదరావు మరియు అతిథులు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ చైర్మన్ దాసు, మనం ఫౌండేషన్ ఫౌండర్ చక్రవర్తి, హెల్ప్ ఫౌండేషన్ (సత్తనపల్లి) వ్యవస్థాపక అధ్యక్షులు కంచర్ల బుల్లిబాబులు మథర్ తెరిసా జాతీయ సేవా పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా గజ్జెల సుమన్ మాట్లాడుతూ ఈ పురస్కారం అందజేసిన మథర్ సర్వీస్ సొసైటీ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ, భవిష్యత్ లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతానని చెప్పడం జరిగింది.



గజ్జెల సుమన్ ప్రభుత్వ ఉపాధ్యాయుడుగా పనిచేస్తూనే 18 సార్లు రక్తదానం చేయడంతో పాటు ఎంతో మందిచే రక్తదానం చేయించడం, అనేక అనాధాశ్రమాలు మరియు వృద్ధాశ్రమాలలో అన్నదానం చేయించడం జరిగింది. కరోనాకాలంలో రోడ్లపై, ఫుట్ పాత్ పై ఉన్న వారికి ఆహార పొట్లాలు అందించడంతో పాటు ఎంతో మందికి నిత్యవసర సరుకులు అందించడం జరిగింది. మరియు ఎంతోమంది పేదవారికి మరియు అనాధలకు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.ఈ సందర్భంగా గజ్జెల సుమన్ ను పలువురు మిత్రులు మరియు శ్రేయోభిలాషులు అభినందించారు.ఈ కార్యక్రమంలో విజయవాడ సినీ ఆర్టిస్టులు, నేషనల్ ఎన్జీవో ప్రతినిధులు, టీవీ ఆర్టిస్టులు, రియల్ ఎస్టేట్ సంస్థల ప్రతినిధులు మరియు సింగర్లు పాల్గొన్నారు.

# గవర్నర్‌ను కలిసిన మాజీ ఎంపీటీసీ



గోవిందరావుపేట, ఆగస్టు 28 (మేజర్ న్యూస్ సూర్య) : ములుగు జిల్లా గోవిందరావుపేట మండలంలోని లక్నవరం సరస్సును సందర్శించడానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి వర్యులు దనసరి సీతక్క, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, మాజీ ఎంపీటీసీ గుండెబోయిన నాగలక్ష్మి-అనిల్ యాదవ్ తెలంగాణ గవర్నర్ కి శాలువాతో సన్మానించి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మండల నాయకులు, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పొన్నం సాయి తేజ పాల్గొన్నారు.





# సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలంటూ భారీ ర్యాలీ

## స్థానిక ఎమ్మార్వో కార్యాలయం నుండి జిల్లా కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 28, మేజర్ న్యూస్(సూర్య): బుధవారం జిల్లా కేంద్రంలో స్థానిక ఎమ్మార్వో కార్యాలయం నుండి జిల్లా కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. గతంలో పీసీసీ అధ్యక్షులు హోదాలో ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి సమగ్ర శిక్ష ఉద్యోగులందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నెలరోజులలో మిమ్మల్ని అందరిని రెగ్యులర్ చేస్తామని చెప్పడం జరిగింది.మరి అధికారంలోకి వచ్చి 9 నెలలు అవుతున్న విద్యాశాఖలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను ఇప్పటివరకు పట్టించుకున్న పాపాన పోలేదు అందుకోసమని బుధవారం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 33 జిల్లాల కేంద్రాలలో ర్యాలీలు నిర్వహించి జిల్లా కలెక్టరేట్ వద్ద నిరసన దీక్ష చేయడం జరిగింది భారీ ఎత్తున నినాదాలు చేస్తూ సీఎం గారు ఇచ్చినటువంటి హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు గత 15 సంవత్సరాలుగా వెట్టిచాకిరి చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులమైన మాకు న్యాయం చేయాలని డిమాండ్ చేయడం జరిగింది గత ప్రభుత్వాలు మమ్మల్ని రెగ్యులర్ చేస్తామని చెప్పి మోసం చేశాయి ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి గారు మమ్మల్ని రెగ్యులర్ చేయాలని ఇచ్చినటువంటి మాటని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తా ఉన్నాం. ఒకవేళ మాకు న్యాయం జరగకపోతే




రాబోయే రోజుల్లో దశల వారి కార్యక్రమాలు చేసి ప్రభుత్వాన్ని ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉంటామని చెప్పి రాష్ట్రంలో ఉన్న 18,000 మంది సమగ్ర శిక్ష ఉద్యోగులు ప్రభుత్వాన్ని హెచ్చరిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా జేఏసీ అధ్యక్షులు మహంకాళి వీరన్న జనరల్ సెక్రెటరీ బానోతు రవి మహిళా అధ్యక్షురాలు మంజుల రాష్ట్ర నాయకులు సహదేవ్ జానకిరామ్ మల్లేశం ఖాదర్ ఐఆర్పిలు సిఆర్పిలు ఎంఐఎస్ కోఆర్డినేటర్లు కంప్యూటర్ కంప్యూటర్ ఆపరేటర్లు పిటిఐలు మెసెంజర్లు కేజీబీవీలు మోడల్ స్కూల్స్ పనిచేసే నాన్ టీచింగ్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు వివిధ ఉపాధ్యాయ సంఘాల రాష్ట్ర జిల్లా నాయకులు మాకు మద్దతు ప్రకటించారు.

# పారిజాతం జ్యువెల్లర్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు



మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 28, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని నూతనంగా నిర్మించినటువంటి పారిజాతం జ్యువెల్లర్స్ ని బుధవారం మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్ అలాగే వారి సతీమణి ఉమా మురళి నాయక్ ప్రారంభించారు ఈ యొక్క ప్రారంభోత్సవ కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే దంపతులను యాజమాన్యం శాలువాలతో సత్కరించారు ఈ కార్యక్రమంలో మహబూ బాబాద్ పట్టణ అధ్యక్షులు, పట్టణ పలు వార్డుల కౌన్సిలర్లు, వార్డు నాయకులు,అధికార ప్రతినిధులు, మాజీ జెడ్పిటిసిలు ఎంపీటీసీలు సర్పంచులు, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో వృద్ధాప్య వైద్య శిబిరం



గీసుగొండ ఆగస్ట్ 28 మేజర్ న్యూస్ (సూర్య)మండలం లోని ఎలుకుర్తి హవేలీ గ్రామ పంచాయతీ ఆవరణంలో బుధ వారం తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో వృద్ధాప్య వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ ఆయుర్వేదిక్ అధికారి డాక్టర్ మైదం రాజు హాజరైనారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు.కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరేష్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సహజ, పర్వీన్, డిపిమ్ రాజు, సిబ్బంది, జూనియర్ వెటర్నరి అధికారి సతీష్,కారోబార్ శంకర్, ఆశా వర్కర్లు,సంజయ్, భాస్కర్, ప్రియాంక,అనిల్,అఖిల్ ,గ్రామస్తులు పాల్గొన్నారు.

# వరంగల్ కోటలో గవర్నర్‌కు సాంప్రదాయ నృత్యాల ద్వారా ఘనంగా స్వాగతం



వరంగల్ టౌన్, ఆగస్టు 28 మేజర్ న్యూస్: రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఖిలా వరంగల్ పర్యటన లో భాగం గా బుధవారం ఖుష్ మహల్ వద్ద జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసిన తెలంగాణ సాంప్రదాయ నృత్యాలైన కోలాటం బతుకమ్మ బోనాల ద్వారా గవర్నర్ కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఖిలా వరంగల్ మధ్య కోట లో ప్రదర్శించిన పేరిణి శివ తాండవం, శివలాస్యం, రాణి రుద్రమ, చిందు యక్షగానం సాంస్క ృతిక విలువలు సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా నృత్యాలు ప్రదర్శించారు. రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ, రాష్ట్ర బిసి సంక్షేమ, రావాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, నగర మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామి రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, సిపి అంబర్ కిషోర్ ఝా, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడే, కార్పొరేటర్లు భోగి సువర్ణ సురేష్, ఉమా దామోదర్ యాదవ్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. కాకతీయ మ్యూజికల్ క్లబ్ ఆధ్వర్యంలో పూర్ణోదయా పాఠశాల విద్యార్థులు ప్రతాపరుద్ర, రాణి రుద్రమ, గణపతి దేవా, ప్రజాకవి కాళోజీ నారాయణరావు, తెలంగాణ పితామహుడు ప్రొఫెసర్ జయశంకర్, కొండా లక్ష్మణ్ బాపూజీ, చాకలి ఐలమ్మ విషధారణ వీక్షకులను





మంత్రముగ్ధుల చేసింది. ఈ సందర్భంగా గవర్నర్ వారితో కలిసి పాదం కలిపి ఫోటోలు దిగారు.అనంతరం ఖిలా వరంగల్ లోని స్వయం భూ ఆలయంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న గవర్నర్ కు ఆలయ అర్చకులు పూర్ణ కుంభం తో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. అనంతరం అర్చకులు గవర్నర్ కు తీర్థ ప్రసాదాలను అందజేసి స్వామి వారి శేష వస్త్రాలను అందజేశారు.

# ములుగు జిల్లాలోని ఒక గ్రామాన్ని త్వరలోనే దత్తత తీసుకోవడం జరుగుతుంది





**తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ**

**గవర్నర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన మంత్రి సీతక్క**

**గవర్నర్ పర్యటనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**

గోవిందరావుపేట, ఆగస్టు 28 (మేజర్ న్యూస్ సూర్య): త్వరలోనే ములుగు జిల్లా లోని ఒక గ్రామాన్ని దత్తత ఒక గ్రామాన్ని త్వరలోనే దత్తత తీసుకోవడం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ తెలిపారు. రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మంగళవారం జిల్లాలో పర్యటించి రాత్రి లక్నవరం సరస్సు ఐలాండ్ లోని కాటేజిలో బస చేశారు. ఉదయం లక్నవరం సరస్సులో రాష్ట్ర గవర్నర్, మంత్రి సీతక్క, ప్రిన్సిపల్ సెక్రెటరీ బి.వెంకటేశం లతో కలిసి బోటింగ్ చేస్తూ లక్నవరం సరస్సు అందాలను తిలకించారు. అనంతరం మంత్రి సీతక్క రాష్ట్ర గవర్నర్ ను ప్రత్యేక ఫోటో చిత్రంను అందించి సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గవర్నర్ పర్యటన ప్రశాంతంగా ముగిసిందని, త్వరలోనే గవర్నర్ ఒక గ్రామాన్ని దత్తత తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర



గవర్నర్ గా నియామకం ఐనా తరువాత మొదటి పర్యటన ములుగు జిల్లాకు విచ్చేసినందుకు రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గవర్నర్ పర్యటనలో సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రజా ప్రజా




ప్రతినిధులకు , జిల్లా యంత్రాంగానికి మీడియా ప్రతినిధులకు జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టూరిజం ఎండి ప్రకాష్ రెడ్డి, జిల్లా ఎస్పీ శబరిష్ , ఐటిడిఏ పిఓ చిత్రా మిశ్రా, డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి, ఆర్డీఓ సత్య పాల్ రెడ్డి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఆసుపత్రులలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు

## జిల్లా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,ఆగస్టు28,మేజర్ న్యూస్ (సూర్య): ఆసుపత్రులలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులకు సూచించారు.బుధవారం పట్టణంలోని జిల్లా ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఆసుపత్రిలోని సర్జికల్, జనరల్ మెడిసిన్, వివిధ వార్డులలో చికిత్స పొందుతున్న పేషెంట్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. చికిత్స పొందుతున్న ప్రతీ పేషేంట్ వద్దకు వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితులను స్వయంగా వారిని అడిగి తెలుసుకున్నారు. పేషేంట్ల యొక్క కేసు షీట్ లను పరిశీలించి వారికి అందిస్తున్న వైద్యాన్ని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ మరియు ఇతర వ్యాధుల పట్ల అప్రమత్తమై పేషెంట్లకు ఇబ్బంది కలుగకుండా వైద్య సేవలు కల్పించాలని సూచించారు. ఆసుపత్రిలోని వార్డులలో ఉన్న మందులను పరిశీలించారు. తెలంగాణ డయాగ్నస్టిక్ ను పరిశీలించి ప్రతిరోజు ఎన్ని టెస్టులు టి.హబ్ కు వస్తున్నాయని, ఎక్కువగా ఎక్కడినుండి శాంపిల్స్ వస్తున్నాయని అడిగి తెలుసుకున్నారు.కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు, ఆర్.ఎం.ఓ డాక్టర్ జగదీశ్వర్,డ్యూటీ డాక్టర్లు, సిబ్బంది ఉన్నారు.

### కంట్రోల్ రూంను తనిఖీ చేసిన కలెక్టర్

జిల్లా కలెక్టరేట్ లోని మొదటి అంతస్థు వైద్య ఆరోగ్య శాఖ లో సీజనల్ వ్యాధులపై ఫిర్యాదుల కొరకు ఏర్పాటు చేసిన కంట్రోల్ రూంను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో తో కలిసి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పరిశీలించారు. రిజిస్టర్ ను పరిశీలించి జిల్లాలో పలు ప్రాంతాలలో



నమోదైన కేసుల వివరాలు అనంతరం సిబ్బంది తీసుకునే చర్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ కంట్రోల్ రూమ్ ద్వారా వచ్చిన ప్రతి ఫిర్యాదు యొక్క స్థితిని నమోదు చేసి సంబంధిత ప్రాంతాల సిబ్బందిని అప్రమత్తం చేసి నమోదైన ప్రాంతంలో సిబ్బంది వ్యాధుల నివారణకు వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలోని అన్ని పి.హెచ్.సి లలో అవసరమైన మెడిసిన్ ను అందుబాటులో ఉంచుకోవాలని అధికారులకు సూచించారు.ఈ తనిఖీ లో జిల్లా వైద్యాధికారి డాక్టర్ జి.మురళీధర్, ఉప వైద్యాధికారి డాక్టర్ ప్రమీల రావ్, ప్రోగ్రాం అధికారులు ఉన్నారు.







# గవర్నర్ పర్యటన ఏర్పాట్లు పూర్తి

## కార్యక్రమాలు ప్రణాళిక పరంగా చేపడుతున్నాం



జనగామ, ఆగస్టు,28. గవర్నర్ పర్యటన ఏర్పాట్లు ఘనంగా చేపడుతున్నామని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ జనగామ మండలంలోని ఓబుల కేశ్వపురం పర్యటించనున్న సందర్భంగా ఏర్పాట్లను బుధవారం సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గవర్నర్ పర్యటన ప్రణాళిక బద్ధంగా కొనసాగేందుకు దేవాలయంలో, ఆడిటోరియంలో పనులు చేపట్టడం జరిగిందన్నారు. మధ్యహాన్నాం 1.00 గంటకు గ్రామానికి చేరుకుంటున్నందున కోలాట బృందంతో ఆలయంలోకి స్వాగతిస్తామన్నారు. అనంతరం దేవాలయంలో దైవ దర్శనం చేసుకుంటారని తదనంతరం మొక్కలు నాటడం జరుగుతుందన్నారు.స్వయం సహాయక బృంద సభ్యులు, ఫైర్ అధికారులు, గ్రామస్థాయి అధికారులు, సిబ్బంది పాల్గొననున్నారని, గ్రామ ప్రొఫైల్ కూడా ఏర్పాటు చేసామన్నారు.అదనపు కలెక్టర్ వెంట జడ్పి సి.ఈ.ఓ.సరిత, పంచాయతీ అధికారిణి స్వరూప, డి.ఈ.ఓ.రాము, మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారిణి జయంతి, బి.సి.సంక్షేమాధికారి తహసీల్దార్ వెంకన్న, ఎంపిడిఓ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.






## ములుగు జిల్లా ఏరియా ఆస్పత్రిని సందర్శించిన

# రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

### ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అందుతున్న సేవలపై ఆరా

ములుగు, సూర్యప్రతినిధి ఆగస్టు 28 (మేజర్ న్యూస్): ములుగు జిల్లాలో రెండు రోజుల పర్యటన అనంతరం తిరుగు ప్రయాణంలో బుధవారం తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ , రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి దనసరి సీతక్కతో కలిసి జిల్లా కేంద్రంలోని ఏరియా ఆస్పత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా గవర్నర్ కు ఆస్పత్రిలో పేషంట్ లకు అందిస్తున్న వైద్య సేవల గురించి అధికారులు వివరించారు. స్వయంగా రాష్ట్ర గవర్నర్, మంత్రి సీతక్క రోగులను అందుతున్న సేవలగురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం పేషంట్ లకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సెక్రెటరీ బి వెంకటేశం, జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్., ఎస్పీ శబరీష్, ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ జగదీశ్వర్, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మోహన్ లాల్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ కవిత బెయిల్ పై విడుదల కావడం పట్ల బిఆర్ఎస్ శ్రేణుల సంబరాలు



చెన్నారావుపేట ఆగస్టు 28 (సూర్య మేజర్ న్యూస్): ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బెయిల్ పై జైలు నుండి విడుదల కావడం పట్ల బిఆర్ఎస్ శ్రేణులు సంబరాలను నిర్వహించారు. బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మంగళవారం బెయిల్ పై విడుదల కావడంతో బిఆర్ఎస్ మండల నాయకులు బోడ బద్దు నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి చెరువుకొమ్ము తండా గ్రామంలో బిఆర్ఎస్ శ్రేణులు టపాసులను కాల్చి స్వీట్లు పంచి సంబరాలను జరుపుకున్నారు. ఎమ్మెల్సీ కవితను పార్లమెంటు ఎన్నికల ముందు కుట్రపూరితంగా అరెస్టు చేశారని మండిపడ్డారు. బిఆర్ఎస్ పార్టీని, కేసీఆర్ ను రాజకీయంగా ఎదుర్కోలేకనే కాంగ్రెస్, బిజెపి కుమ్మక్కై ఎమ్మెల్సీ కవితపై అక్రమ కేసులు బనాయించి ఐదు నెలలు జైల్లో ఉంచారన్నారు. బిజెపి, కాంగ్రెస్ నాయకులకు దమ్ముంటే కవిత మీద చేసిన ఆరోపణలు నిరూపించాలని సవాల్ విసిరారు. ఆంధ్ర పాలకుల మెడలు వంచి తెలంగాణను సాధించిన కేసీఆర్ ను మానసికంగా ఇబ్బంది పెట్టడానికే కవితను అరెస్టు చేశారన్నారు. బిఆర్ఎస్ పార్టీని బిజెపిలో, కాంగ్రెస్ లో విలీనం చేస్తున్నారంటూ చేస్తున్న చవకబారు ప్రకటనలు మానుకోవాలని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు భూక్య కిమ నాయక్, బోడ ధంజ, బిఆర్ఎస్ మండల సోషల్ మీడియా ఇంచార్జ్ బోడ మురళి నాయక్, భూక్య స్వామి, బోడ రవి నాయక్, శంకర్, గుగులోత్ వీరన్న, నర్సు, భూక్య లచ్చిరాం, వాంకుడోతు బాలు, అజ్మీర మోహన్, దేవ, వీరస్వామి, శివ, భీము, నరసింహ, బోడ సాగర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## మూడు కుటుంబాలకు ఆర్థిక సహాయం



గీసుగొండ ఆగస్ట్ 28 మేజర్ న్యూస్ (సూర్య): మనుగొండ గ్రామంలో అనారోగ్యం కారణంగా బాధపడుతున్న మాదాసి స్వామి, మాదాసి రామదాసు, బోయ సుమన్ లకు జిల్లా నాయకులు, ప్రజా సేవకులు అల్లం బాలకిషోర్ రెడ్డి పంపిన ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ మండల నాయకులు అల్లం మర్రెడ్డి అందజేశారు.కార్యక్రమంలో మాదాసి రాంబాబు, గ్రామ పార్టీ అధ్యక్షుడు కందికొండ రాజు, గాడుదుల బొంద్యాలు, కనుకయ్య ,కందికొండ రాజకుమార్, కొమ్ము మల్ల సామి, గాడుదుల కొమురయ్య ,కందికొండ ప్రభాకర్ ,చింత దేశపతి, కాగితా అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్ పర్యటన విజయవంతంతో ఊపిరి పీల్చుకున్న జిల్లా అధికార యంత్రాంగం

### అధికారుల శ్రమకు జిల్లా వ్యాప్తంగా ప్రశంసల జల్లు

### రెండు రోజులపాటు గవర్నర్ వెంటే మంత్రి సీతక్క

### సమ్మక్క సారలమ్మ జాతర జాతీయ పండుగగా గుర్తింపు కోసం విజ్ఞప్తి

ములుగు, సూర్యప్రతినిధి ఆగస్టు 28 (మేజర్ న్యూస్): ములుగు జిల్లాలో రెండు రోజులపాటు విడిది చేసేందుకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పర్యటన జిల్లాలో విజయవంతంగా ముగిసింది. గవర్నర్ పర్యటన ఏర్పాట్లలో మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, జిల్లా ఎస్పీ శబరిష్ విస్తృతంగా నిమగ్నమై గవర్నర్ పర్యటనను విజయవంతం చేశారు. ఇప్పటికే రామప్ప ఆలయం యునెస్కో గుర్తింపు పొంది అంతర్జాతీయ ఖ్యాతిని పెంపొందించుకోగా మరో పర్యాటక కేంద్రమైన లక్నవరం సైతం జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చేలా మంత్రి సీతక్క కృషి చేశారు. ఇందుకు కలెక్టర్, ఎస్పీ, జిల్లా అధికార యంత్రాంగం కృషి తోడవడంతో ఏజెన్సీ ప్రాంతమైన లక్నవరం చెరువులో, ములుగు జిల్లాలో గవర్నర్ పర్యటన విజయవంతమైంది. మరోవైపు గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర గవర్నర్ మారుమూల అటవీ ప్రాంతమైన లక్నవరం చెరువులో విడిది చేయడం మరో సంచలనం. గతంలో పూర్తి నక్సల్స్ ప్రభావిత ప్రాంతమైన ఈ ఏరియా పై పోలీసులు పూర్తిస్థాయిలో పట్టు సాధించి గవర్నర్ విడిది చేసే అద్భుత సుందర ప్రాంతంగా లక్నవరం సరస్సును ఎంచుకున్నారు. చుట్టూ నీటి మధ్యలో ఐలాండ్ లోని కాటేజ్ లో గవర్నర్ విడిది చేయగా వందలాది మంది పోలీసుల పహారా జిల్లా ఎస్పీ



ప్రణాళికలు తోడవడంతో గవర్నర్ పర్యటన విజయవంతంగా ముగిసింది. గవర్నర్ పర్యటనలకు ముందు మంత్రి సీతక్కతోపాటు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జిల్లా ఎస్పీ శబరిష్ ఎప్పటికప్పుడు జిల్లా అధికారులతో సమావేశాలు నిర్వహించి గవర్నర్ పర్యటనను విజయవంతం చేసేలా కృషి చేయడంతో జిల్లా వ్యాప్తంగా అటు మంత్రి సీతక్కకు జిల్లా అధికార యంత్రాంగానికి ప్రశంసలు జల్లు కురుస్తుంది.

# మెపా మండల అధ్యక్షులుగా యాట రవికుమార్ ముదిరాజ్

### ముఖ్య అతిథిగా మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్

ఖానాపూరం ఆగష్టు 28,సూర్య మేజర్ న్యూస్ : ఖానాపూర్ మండల కేంద్రంలో బుధవారం నాడు మెపా టీజీ మెపా ( ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర ) వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ ముదిరాజ్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి (మెపా తెలంగాణ) మెపా టీజీ – ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ జాతి అభివృద్ధి ఐక్యత కోసం ముదిరాజ్ యువత ముందుకు రావాలని కోరారు. రానున్న రోజుల్లో ముదిరాజ్ ఐక్యంగా ఉండి పోరాడాలని అన్నారు.అనంతరం వరంగల్ జిల్లా ఖానాపూర్ మండల మెపా అద్యక్షులు గా యాట రవి కుమార్ ముదిరాజ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.





నూతన అద్యక్షులు రవికుమార్ ముదిరాజ్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన మెపా రాష్ట్ర,జిల్లా , మండల నాయకులకు ధన్యవాదాలు తెపుపుతూ జిల్లాల్లో,మండలం లో ముదిరాజ్ ల జాతి అభివృద్ధి కోసం నా వంతు కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర కార్యదర్శులు సింగారపు రామ కృష్ణ,దండు చిరంజీవి,నీరటి రాజు,వరంగల్ జిల్లా ప్రధాన కార్య దర్శి పెండ్యాల కృష్ణ, నర్సంపేట డివిజన్ గౌరవ అధ్యక్షులు పిట్టల కుమార్, ఏలబోయిన రాజు, దండు తిరుపతి, నూతన్, రాకేష్, రమేష్,రాజమౌళి, మహర్షి,నర్సయ్య ముదిరాజ్, భయ్యా భాస్కర్,లక్క ప్రవీణ్,గడ్డం శివ,మూలకల మహేందర్,ములకల మురళీ,అన్నబోయిన గణేష్ ముదిరాజ్ లతో పాటు కుల బంధువులు పాల్గొన్నారు.

# నీటిపారుదల, పౌరసరఫరాల శాఖల మంత్రి పర్యటనకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్

కన్నాయిగూడెం, ఆగస్టు 28(మేజర్ న్యూస్ సూర్య ): 30వ తేదీ ములుగు జిల్లాలో నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యటన కు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు.బుధవారం జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. కన్నాయిగూడెం మండలంలోని దేవాదుల ఇంటెక్ వెల్ పంప్ హౌస్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నీటిపారుదల శాఖ మంత్రి పర్యటన నేపథ్యంలో హెలిపాడ్, రహదారి, రివ్యూ సమావేశ ఏర్పాట్లను పూర్తి చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. అనంతరం తుపాకులగూడెం గ్రామంలోని ఆశ్రమ పాఠశాలను , అం గన్వాడి కేంద్రాన్ని -1 తనిఖీ చేసి విద్యార్థులతో మాట్లాడారు. అంగన్వాడి చిన్నారులకు, పాఠశాల విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని అధికారులను





ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ విజయభాస్కర్ , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జగదీష్, డి ఈ ప్రవీణ్, శరత్, తహసిల్దార్ సలీం, ఎంపిఓ, తదితరులు పాల్గొన్నారు.





## గవర్నర్‌కు ఘన స్వాగతం పలికిన మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు



వరంగల్ టౌన్, ఆగస్టు 28 ,మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మూడు రోజుల పర్యటన లో భాగంగా బుధవారం గవర్నర్ వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ పర్యటనలో భాగంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు గవర్నర్ కు పుష్పగుచ్చం అందజేసి సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను కొండా మురళీధర్ రావు గవర్నర్ తో కలిసి వీక్షించారు. కళాకారులను అభినందించారు.

# నిరుద్యోగ మహిళలకి బాసటగా నిలుస్తున్న సాయిబాబా దేవాలయం కమిటీ



**ఎస్బిఐ ఆర్సిటీ సహకారంతో**

**70 మంది మహిళలకు,ఉపాధికి, చేయూత**

**వృత్తివిద్య కోర్సులో ఉత్సాహం చూపుతున్న యువతులు, మహిళలు**

**సేవ చేయడమే మా లక్ష్యం: చైర్మన్ పెండ్యాల ప్రభాకర్**

**రెండు బ్యాచ్ లు నేటికీ 15 రోజులగా దిగ్విజయం**

ఏటూరునాగారం, ఆగస్టు 28 ( మేజర్ న్యూస్ సూర్య ): దేశ పురోగతికి గ్రామాల అభివృద్ధి తోనే ముడిపడి ఉందన్న జాతిపిత మహాత్మా గాంధీ మాటలను స్ఫూర్తిగా తీసుకొని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బిఐ) గ్రామీణ ఉపాధి శిక్షణ సంస్థ (ఆర్ సే టి) సహకారంతో డైరెక్టర్ బాస రవి ప్రోత్సాహంతో ఫ్యాకల్టీ పరికి కిషోర్ కుమార్ సహకారంతో ఏటూరు నాగారం లోని సాయిబాబా దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో మగ్గం వర్క్ నిర్వహించడం ఏటూరు నాగారం సబ్ డివిజన్ పరిధిలోని 18 నుండి 45 సంవత్సరాల వయసులోపు మహిళలలు 70 మంది మహిళలు ఉత్సాహంతో నేటికి 15 రోజులు శిక్షణ పూర్తి కావడం శిక్షణ ఇస్తున్నటువంటి అనంతుల రజిత , జంపాల సృజన నేర్పించే విధానంతో అసలే నీడిల్ పట్టని వాళ్లు ఈరోజు మగ్గంతో బ్లౌజె కంప్యూటర్ డిజైనింగ్ నేర్చుకోవడం మాకు ఎంతో సంతోషాన్నించిందని చైర్మన్ పెండ్యాల ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు.



వీళ్ళ ఉత్సాహం చూసి ఆర్ సే టీ వాళ్ల ప్రోత్సాహంతో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన అన్నారు. మొదటి ప్రయత్నం విజయవంత నడవడం గల కారణం కమిటీలోని సభ్యులు అందరూ సహకరించడం వివిధ గ్రామాల నుండి వస్తున్న మహిళలు, ఎంతో ఉత్సాహంగా ,క్రమం తప్పకుండా వస్తూ, శిక్షణ తీసుకుంటున్నారు. పలువురు అధికారులు కూడా,పర్యవేక్షించి శిక్షణ,



పొందుతున్న మహిళలకు,బాసటగా నిలుస్తున్నారు. మహిళలు ఇప్పటి వరకు నేర్చుకుంటున్న,మహిళలు వారి ,శిక్షణను కూడా,ఆయా సందర్భంలో ,సమావేశంలో కూడా,అధికారులకు,విశ్లేషించి,చెబుతూ మన్ననలు పొందారు.శభాష్ అనిపించుకున్నారు.ఇంతేకాకుండా ఇది పూర్తి అయిన తర్వాత, బ్యూటి పార్లర్, సెల్ రిపేరింగ్, రక రకాల శిక్షణ లు కూడా, అందరి సహకారంతో త్వరలోనే ఆలయ ఫంక్షన్ హాల్లో,నిర్వహిస్తామని ఆలయ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్ఒక ప్రకటనలో తెలిపారు.నిరుద్యోగ ,యువతీ యువకులకు, మహిళలకు సేవ చేసి,వారిని ఒక స్థానంలో,ఉపాధి లో ముందుకు కొనసాగాలని అన్నారు.ఆలయ కమిటీ గా చైర్మన్ బాధ్యతలు తీసుకున్న తర్వాత,దేవాలయం అభివృద్ధి కి,కృషి చేస్తూ, ఒక ప్రక్క నిరుద్యోగులకు బాసటగా వుంటున్న ఈ సందర్భంలో కూడా పలువురు మన్ననలు పొందారు.







# తెలంగాణ గవర్నర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన ఇనగాల

హనుమకొండ , ఆగస్టు28, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను వరంగల్ పర్యటనలో భాగంగా బుధ వారం కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. అంతకు ముందు వరంగల్ నగరానికి విచ్చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి అరడ్స్ అండ్ సైన్స్ కాలేజి మైదానంలో ఇనగాల వెంక్రటాంరెడ్డి ఘన స్వాగతం పలికారు.

# హనుమకొండ రెడ్ క్రాస్ సేవలు అభినందనీయం

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఆగస్టు 28, మేజర్ న్యూస్ : హనుమకొండ రెడ్ క్రాస్ సేవలు అభినందనీయ మని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు.బుధవారం హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటి ప్రాంగనంలో తలసేమియా బాధితుల కోసం తలసేమియా వార్డును తెలంగాణ రాష్ట్ర గవర్నర్, రెడ్ క్రాస్ సొసైటి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జిష్ణుదేవ్ వర్మ ప్రారంభించి శిలాఫకం ఆవిష్కరించారు. ముందుగా గవర్నర్‌కు రెడ్ క్రాస్ సొసైటి అధ్యక్షులు పి. ప్రావిణ్య, పాలక వర్గం ఘనంగా స్వాగతం పలికి బొకే అందచేశారు. జూనియర్ రెడ్ క్రాస్ విద్యార్థులు బ్యాండ్ మార్చ్‌తో గవర్నర్‌ను స్వాగతించారు. అనంతరం రెడ్ క్రాస్ ఆవరణలో జెండా ఎగుర వేసి , మొక్కను నాటారు. జనరిక్ మెడికల్ షాప్‌ను సందర్శించి మందుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. తల సేమియా సెంటర్‌ను సందర్శించి బాధితులతో మాట్లాడి పండ్లు పంపిణి చేసి రిబ్బన్ కట్






చేసి తలసేమియా వార్డును ప్రారంభించారు. అనంతరం గవర్నర్ మాట్లాడుతూ తెలంగాణ గవర్నర్‌గా వచ్చిన తరువాత మొట్ట మొదటి అధికారిక ప్రారంభోత్సవ కార్యక్రమం హనుమకొండ రెడ్ క్రాస్ తలసేమియా వార్డు కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రక్తదానమే కాకుండా ఎన్నో రకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న హనుమకొండ రెడ్ క్రాస్ అభ్యున్నతికి ప్రభుత్వపరంగా అన్ని విధాలా సహాయ సహకారాలు అందించాని మంత్రి పొన్నం ప్రభాకర్‌కు తెలిపారు. తలసేమియా బాధితులకు చేస్తున్న సేవలకు రెడ్ క్రాస్ పాలక వర్గాన్ని గవర్నర్ అభినందించారు. రెడ్ క్రాస్ పాలక వర్గం శాలువలు, షీల్‌లతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో హనమకొండ రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ పి. విజయ చందర్ రెడ్డి కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, పెద్ది వెంకట నారాయణ గౌడ్, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి , రాష్ట్ర పాలక వర్గ సభ్యులు ఈవి శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

# విద్య, వైద్యంపై నిర్లక్ష్యం వద్దు

**విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి**

**పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి**

**వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి**

**పూర్తిస్థాయి వైద్య సేవలు అందించాలి**

**విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు: కలెక్టర్ రాహుల్ శర్మ**

కాటారం ఆగస్టు 28 మేజర్ న్యూస్ సూర్య: విద్య వైద్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పాఠశాలల నిర్వహణపై వైద్య సేవలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. బుధవారం కాటారం మండలంలో కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. యూత్ ట్రైనింగ్ కేంద్రం, కెజిబివి పాఠశాల, గిరిజన రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థులతో పాఠాలు చదివించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు తరచూ వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. అత్యవసర సేవలకు జిల్లా కేంద్రంలోని 100 పడకల ఆసుపత్రికి తీసుకెళ్లాలని పేర్కొన్నారు. ఆరోగ్యం బాగా లేక ఇండ్లకు వెళ్లిన విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని వాకబు చేయాలని సూచించారు. సంక్షేమ వసతి గృహల్లో సోలార్ హీటర్లు, ఆర్ ఓ ప్లాంట్స్ ఏర్పాటుకు మండల ప్రత్యేక అధికారుల ద్వారా ప్రతిపాదనలు పంపాలని సూచించారు. వినియోగానికి పనికిరాకుండా నిరుపయోగంగా ఉన్న వస్తువులను తొలగించాలని ఆదేశించారు. గిరిజన రెసిడెన్షియల్ పాఠశాలల్లో డార్మెటరి అప్పగించకపోవడం వల్ల విద్యార్థులు ఆరుబయట భోజనం చేయాల్సి వస్తుందని తక్షణమే డార్మెటరి అప్పగించే విదంగా చర్యలు తీసుకోవాలని గిరిజన సంక్షేమ శాఖ డిడిని ఆదేశించారు. అదేవిధంగా యూత్ ట్రైనింగ్ కేంద్రం నిర్వహణ తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. భవనం నిర్వహణ లోపం వల్ల నిరుపయోగంగా ఉందని, వినియోగంలోకి తేవాలని వారం రోజుల్లో పూర్తిస్థాయిలో మరమ్మతులు నిర్వహించి ముస్తాబు చేయాలని ఆదేశించారు.

గిరిజన సంక్షేమ శాఖ డిడి ఒక్క సమావేశానికి కూడా రావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కేజీబివి పాఠశాలల్లో చేపట్టిన మరమ్మతు పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. వంట సామాన్లు భద్రపరచే గదిని పరిశీలించారు. మెనూ ప్రకారం ఆహార పదార్థాలు అందించాలని తెలిపారు. నిత్యావసర సరుకులు సకాలంలో సరఫరా జరుగుతుందా లేదా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో ఆయన వెంట అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిపిఓ.నారాయణరావు, జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, ఆర్డిఓ మంగిలాల్, తహసీల్దార్ నాగరాజు కళాశాలల ప్రిన్సిపాల్స్ తదితరులు పాల్గొన్నారు.





# వంట చేయడానికి అత్యుత్తమ ఎంపికగా ఫియోనా రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్

**బంగే ఇండియా తన మార్కెట్ ను విస్తరించడంలో భాగంగా ది సిటీ ఆఫ్ హైదరాబాద్ కార్యక్రమం**

హైదరాబాద్, 24 ఆగస్ట్, 2024: ఎడిబుల్ ఆయిల్స్ మార్కెట్లో అగ్రగామిగా ఉన్న బంగే ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (బంగే ఇండియా), తెలంగాణ రాష్ట్రంలో తన కుటుంబం నుండి రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ బ్రాండ్, ఫియోనాను విస్తరించనున్నట్లు సగర్వంగా ప్రకటించింది. ఫియోనా రిఫైన్డ్ సన్ఫ్లవర్ ఆయిల్లో మొత్తం శ్రేయస్సును నిర్వహించడానికి చాలా కీలకమైన విటమిన్లు ఏ, డి , ఈ ఉన్నాయి. అయినప్పటికీ, వంట ప్రక్రియలో ఈ విటమిన్లు గణనీయమైన మొత్తంలో నాశనమవుతాయని ఆహారాన్ని చేరుకోలేవని చాలామందికి తెలియదన్నారు. దీనిని గుర్తించిన బంగే ఇండియా, ఫియోనా రిఫైన్డ్ సన్ఫ్లవర్ ఆయిల్ను కొత్త వీటో ప్రోడక్ట్ ఫార్ములాతో ప్రారంభించింది. ఫియోనాతో వంట చేయడానికి ఉత్తమ ఎంపికగా మార్చింది. మార్కెట్లోని సాధారణ పొద్దు తిరుగుడు నూనెలతో పోలిస్తే, ఈ ప్రత్యేకమైన కాన్సెప్ట్ నూనె నుండి విశేషంగా 50 శాతం విటమిన్లను మీ ఆహారానికి అధికంగా అందిస్తుంది. ఈ సంవత్సరం, తెలంగాణ మార్కెట్లో ఈ పోషక-కేంద్రీకృత




వంట నూనెను ప్రారంభించడంతో బ్రాండ్ తన పరిధిని విస్తరించింది. ఫియోనా రిఫైన్డ్ సన్ఫ్లవర్ ఆయిల్ను తెలంగాణకు తీసుకరావడం పట్ల తన ఉత్సాహాన్ని వ్యక్తం చేస్తూ మిస్టర్ వినయ్ శ్రీవాస్తవ- వైస్ ప్రెసిడెంట్ బిజినెస్ హెడ్, బంగే ఇండియా ఇలా 'బంగే ఇండియాలో, శ్రేష్ఠత, భద్రతపై దృష్టి సారించి అత్యుత్తమ ఉత్పత్తులను అందించడం పట్ల మా అంకితభావం వంటకు ఉత్తమ ఎంపిక ఫియోనా రిఫైండ్ సన్ఫ్లవర్ ఆయిల్ను ప్రారంభించడం ద్వారా నిరూపించినట్లు తెలిపారు. ఫియోనా రిఫైన్డ్ సన్ఫ్లవర్ ఆయిల్ను ప్రారంభించడం ద్వారా, తెలంగాణలోకి విస్తరించాలనే మా నిర్ణయం సన్ఫ్లవర్ ఆయిల్కు అతిపెద్ద మార్కెట్లలో ఒకటి కావడంతోపాటు అనేక కీలక కారణాల నేపథ్యంలో వచ్చింది. ఫియోనా రిఫైన్డ్ సన్ఫ్లవర్ ఆయిల్ యొక్క విశేషమైన ప్రయోజనాలను తెలంగాణకు తీసుకురావడానికి మేము సంతోషిస్తున్నాము. పెరుగుతున్న మార్కెట్లో దీనిని స్వీకరించడం చాలా ఆశాజనకంగా ఉంది. లాంచ్ గురించి మాట్లాడుతూ, ప్రఖ్యాత తెలుగు నటి లావణ్య త్రిపాఠి ఇలా అన్నారు, 'ఫియోనా రిఫైన్డ్ సన్ఫ్లవర్ ఆయిల్ లాంచ్లో భాగమైనందుకు నాకు చాలా ఆనందంగా ఉంది. నాకు, వంట అనేది నా కుటుంబానికి ఆరోగ్యకరమైన, రుచికరమైన ఆహారం అందించడం, దీనికి ఫియోనా వీటోప్రొటెక్ట్ ఆయిల్ ఒక మంచి ఎంపిక అన్నారు.తెలంగాణలోని ప్రతి ఇంట్లో ఫియోనా ప్రధాన ఎంపికగా మారుతుందని నేను విశ్వసిస్తున్నాను.ఫియోనా రిఫైన్డ్ సన్ఫ్లవర్ ఆయిల్ పౌచ్, పెట్ బాటిల్ మరియు జార్ వంటి ప్యాక్ ఫార్మాట్లతో సహా ఎంచుకోవడానికి విస్తృత శ్రేణి ప్యాక్ పరిమాణాలలో అందుబాటులో ఉంటుంది. బంగే ఇండియా అనేది బంగే గ్లోబల్ ఎస్ఎ లో ఒక భాగం – ఇది 200 సంవత్సరాలకు పైగా ఉన్న గ్లోబల్ అగ్రిబిజినెస్ మరియు ఫుడ్ కంపెనీ. బంగే గ్లోబల్ ప్రపంచ వ్యాప్తంగా వినియోగదారులకు సేవలందించేందుకు నూనె గింజలు మరియు ధాన్యాలను కొనుగోలు చేస్తుంది. విక్రయిస్తుంది, నిల్వ చేస్తుంది, రవాణా చేస్తుంది. వాణిజ్య వినియోగదారులు మరియు వినియోగదారుల కోసం వంటలో వాడతగిన అత్యుత్తమ నూనె ఉత్పత్తులను ప్రాసెస్ చేస్తుంది. ఆహార సంస్థలు ఉపయోగించే పదార్థాలను తయారు చేస్తుంది.